నా గురించి కొంత.................

దాసరి ఇమ్మానియేలు అను నేను సామాజిక కార్యకర్తను, ప్రకాశం జిల్లా లోక్ సత్తా ఉధ్యమ సంస్థ నకు జిల్లా కో కన్వీనర్ గా వ్యవహరిస్తున్నాను. యునైటెడ్ ఫోరం ఫర్ ఆర్.టి.ఐ. క్యాంపేన్, ఆంధ్రప్రదేశ్ నకు సంబంధించి మూడు (నెల్లూరు, ప్రకాశం, గుంటూరు) జిల్లాల కన్వీనర్ గా ఉన్నాను. ఎన్నికల నిఘావేదిక సభ్యునిగా కొనసాగుచున్నాను. వృత్తి: వ్యవసాయం మరియు సర్వీ, యూకలిప్టస్ బాదుల వ్యాపారం చేస్తున్నాను.

నేను సమాచార హక్కు చట్టం దరఖాస్తు దారునిగా, ప్రచారకునిగా సుమారు 9 సంవత్సరాలుగా పనిచేయుచున్నాను. నేను 2010వ సంవత్సరంలో సమాచార హక్కు చట్టం 2005 పై ToT గా ఆంధ్రప్రదేశ్ రూరల్ డెవలప్ మెంట్ అకాడమీ (అపార్డ్) నందు శిక్షణ పొంది యున్నాను.

అప్పటి నుండి అనేక స.హ.చట్టంపై కళాశాలలో, దళిత, బహుజన సంఘాలకు, యువతకు శిక్షణా కార్యక్రమాలు ఏర్పాటు చేసియున్నాను. అనేక స్వచ్ఛంద సంస్థలు ఏర్పాటు చేసిన కార్యక్రమాలలో స.హ. చట్టంపై శిక్షణ ఇచ్చియున్నాను. మండల స్థాయి అధికారులకు కూడా నర్సీపట్నం ఏజెన్సీ ఏరియా నందు 2011 లో స.హ. చట్టంపై శిక్షణ ఇచ్చియున్నాను.

2011 లో డాIIమర్రి చెన్నారెడ్డి మానవ వనరుల అభివృద్ధి సంస్థ, ఆంధ్రప్రదేశ్, హైదరాబాద్ నందు అధికారులకు, స.హ. కార్యకర్తలకు సమాచార హక్కు చట్టం పై ఇచ్చిన శిక్షణా కార్యక్రమంలో పాల్గొనినాను.

2014 లో డాIIమర్రి చెన్నారెడ్డి మానవ వనరుల అభివృద్ధి సంస్థ, ఆంధ్రప్రదేశ్, హైదరాబాద్ నందు జరిగిన "BEST PRACTICES & SUCCESS STORIES" అనే వర్క్ షాప్ నందు పాల్గొని నా సక్సెస్ స్టోరీస్ ప్రజెంటేషన్ చేసియున్నాను.

2014 వ సంవత్సరంలో పర్సనల్ మరియు శిక్షణ విభాగం, సిబ్బంది మంత్రిత్వ శాఖ, ప్రజా పిర్యాదులు మరియు పించన్లు, భారత ప్రభుత్వం వారు ఆర్.టి.ఐ. పై నిర్వహించిన 15 రోజుల ఆన్ లైన్ సర్టిఫికేట్ కోర్సును సెంటర్ ఫర్ గుడ్ గవర్నెన్స్, హైదరాబాద్ కేంద్రంలో పూర్తి చేసినాను.

2015 లో డాIIమర్రి చెన్నారెడ్డి మానవ వనరుల అభివృద్ధి సంస్థ, ఆంధ్రప్రదేశ్, హైదరాబాద్ నందు నిర్వహించిన "TRAINING OF TRAINERS PROGRAMME ON RIGHT TO INFORMATION ACT" (ToT) శిక్షణ కార్యక్రమంలో శిక్షణ పొందియున్నాను.

ఇవే కాకుండా అనేక ప్రభుత్వ కార్యక్రమాలకు సంబంధించి NIRD (భూమి సమస్యలపై, భూసేకరణ చట్టంపై), APARD (భారత్ నిర్మాణ్ వాలంటీర్, జాతీయ జీవనోపాధుల మిషన్, ఉపాధి హామీ మొదలగు వాటికి సంబంధించి) నిర్వహించిన శిక్షణ పొందియున్నాను.

2012 లో సమాచార హక్కు చట్టంపై "త్రినేత్రం" అనే 80 పేజీల పుస్తకాన్ని దాతల సహాయంతో రూపొందించి శిక్షణ పొందిన వారికి, అధికారులకు ఉచితంగా అందచేయుచున్నాను.

2007 – 08 సంవత్సరం నుండి సమాచార హక్కు చట్టంపై సామాన్యులకు అర్ధమయ్యే రీతిలో అనేక రకములైన కరపత్రములు, చిన్న పత్రికలలో వ్యాసములు వ్రాసి ప్రజలలో అవగాహన పెంపొందించుటకు కృషిచేయుచున్నాను.

సమాచార హక్కు చట్టం పై జాతీయ సెమినార్లలో పాల్గొనినాను. సమాచార హక్కు చట్టంపై అనేక నమూనా దరఖాస్తులు రూపొందించి ఉచితంగా అందచేయుచున్నాను. ఎప్పటికప్పుడు వచ్చే ఉత్తర్వులను అధికారులకు, స.హ. దరఖాస్తు దారులకు, పౌరులకు తెలియ చెప్పుచున్నాను.

నేను తీసుకున్న సమాచారం ప్రకారం అవినీతి ఆస్థులకు సంబంధించి రాజకీయ నాయకులపై లోకాయుక్త నందు మిత్రునితో కలసి కేసు దాఖలు చేసియున్నాను. మరియు ఇసుక అక్రమ త్రవ్వకాలకు సంబంధించి, వాటి అనుమతులకు సంబంధించి మరియు మా ప్రాంతంలో ఉన్న రంగుల కార్ఖణాలు (డ్రైయ్యింగ్ యూనిట్స్) ద్వారా జరుగుచున్న భూగర్భ కాలుష్యంపై కూడా గౌరవ హైకోర్టు నందు కేసులు వేసియున్నాను. మరియు అనేక అవినీతి పనులకు సంబంధించి పంచాయితీరాజ్, రెవెన్యూ శాఖల వారికి నేను సేకరించిన సమాచారం ప్రకారం పిర్యాదులు చేసియున్నాను.

కృతజ్ఞతలు

దాసరి ఇమ్మానియేలు.

స.హ. కార్యకర్త,

మొబైల్ నం.9059990345,

8686025125.